
# షవర్ బాత్

సూశేపల్లి విజయ

"ఈ సృష్టిలో అందం అంతా ఎక్కడ నిబిడీకృతమై వుందో మీకు తెలుసా? చెట్లు, చేమలు, నదులు, కొండలు, లోయలూ.. వేసవేల చిత్రకారులు తదేక దీక్షతో కూడా సృష్టించలేని సౌందర్య సంపద ఈ ప్రకృతిలోనే వుంది కదూ... మరి నా దృష్టిలో ఈ సృష్టిలో అందమంతా ఎక్కడ నిబిడీకృతమై వున్నదో తెలుసా – బెటరాఫ్ బెస్టాఫ్ నందినిలోనే... అవును... నందిని కళ్ళు, పెదాలు, శంఖంలాంటి నునుపైన భుజాలు నడుం ఒంపు, లోతైన నాభి... ఎన్నందాలో.. చూసే నా కళ్ళకు ప్రకృతిని మించిన అందం కనిపిస్తోంది... మరెప్పుడైనా ఓ వెన్నెల రాత్రి... ఓ మంచుకురిసే వేళ... ఈ ప్రకృతిని చూడలేకపోయామే అని ఫీలయ్యే క్షణాన... మీ భార్యలోని అందాలను చూడండి... మీకే తెలుస్తుంది" – శ్రీహర్ష



***

నందిని షవర్ కింద నిలబడి వుంది. చిన్నపాటి ఇల్లులా వుంది ఆ బాత్రూం. ఇంపోర్టెడ్ జకుజా బాత్ టబ్... జర్మనీ నుంచి తెప్పించిన మిర్రర్... ఆ బాత్రూంలో వున్న ప్రతిదీ కళాత్మకంగానే కాదు, శృంగారాత్మకంగా వుంది.

జుట్టుకు వున్న క్లిప్ తీసింది. టీవీ యాడ్‌లో కనిపించే కురులు ఆమెవి.... వాటిని వెనక్కి తోసింది. ఆమె చేతి వేళ్ళు నిపుణుడైన సర్జన్ చేతుల్లా పనిచేస్తున్నాయి.

ఆమె నడుమును గట్టిగా వాటేసుకున్న చీరకుచ్చెళ్ళు నేలమీద కుప్పకూలిపోయాయి. పెట్టీకోట్ ఆమె సున్నితమైన చేతివేళ్ళకు దాసోహమంది. ఆమె చరణాగతమైంది. బ్లౌజ్ పక్కకు తప్పుకుంది. బ్రా సిగ్గుతో తుర్రుమంది.

రతికైనా మతిపోయే భంగిమ... మన్మధుడికైనా మతి చాంచల్యం కలిగే సౌందర్యం... ఆమె జర్మనీ నుంచి తెప్పించిన మిర్రర్‌కు అభిముఖంగా వుంది.

ఆమె కుడిచేయి షవర్‌ని ఆన్‌చేసింది. ఒక నీటి చుక్క మెల్లగా ఆమె తలమీద పడింది. ఆ తర్వాత సన్నటి ధార.

ఆమెను చూసే ఆమె ఈర్ష్యపడేంత అందం నందినిది. నందివర్ధనం లాంటి అధర సౌందర్యం. బంతి చేమంతుల మిశ్రమంతో తయారైన... బొద్దుగా వుండే ఆమె శరీరాకృతి. మల్లెలను మర్దించి, ఆమె వక్ష సౌందర్యాన్ని తీర్చిదిద్దారా? గులాబీ రేకులతో శరీర సౌకుమార్యాన్ని సృష్టించారా?

ఆమె నడుం ఒంపులో ఇంద్రధనుస్సుని అలంకారంగా పెట్టారా?

ఆమె నాభిలో చిన్నపాటి లోయను సృష్టించారా?

ఆమెకు శ్రీహర్ష గుర్తుకు రావడం కాకతాళీయం కాదు. ఆ క్షణం ఆమెకు శ్రీహర్ష గుర్తుకు రావడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. ఇలాంటి సమయాన్ని అతను ఎంజాయ్ చేసినంతగా, ఏ భర్త ఎంజాయ్ చెయ్యలేడేమో.

''స్నానం చేయడం ఓ ఆర్ట్ తెలుసా?'' అంటాడు.

నిజమే... ఒకప్పుడు బాత్రూంలో దూరి, మెకానికల్‌గా సబ్బుతో ఒళ్ళు తోమి, షాంపూతో తలంటుకొని బుద్ధిగా నైటీ వేసుకొని బయటకు వచ్చే తను, స్నానం అంటే ఓ మొక్కుబడి పని... ఓ కంపల్సరీ రొటీన్ వర్క్ అనుకునేది. కానీ శ్రీహర్షతో పెళ్ళయ్యాక.

ఆమెకు షవర్ నుంచి జారిపడే నీటిధార చల్లగా అనిపించడం లేదు. వెచ్చగా... నులివెచ్చగా అనిపిస్తోంది. శ్రీహర్ష ఊపిరిలా వెచ్చగా, శ్రీహర్ష ఉచ్ఛ్వాస నిశ్వాసాల్లా వేడిగా... ఆమె కళ్ళు అరమోడ్పులయ్యాయి. ఆమె చేతులు అప్రయత్నంగా ఆమె శరీరాన్ని స్పృశించేస్తున్నాయి. తొలి అనుభవం ఆమె స్మృతిపథంలోకి వచ్చింది.

* * *

తొలిరాత్రి సంబరం మొదలైంది.

అయిదున్నర అడుగుల నందిని తొలకరి జల్లులా, సిగ్గుల మొగ్గయి, మంచం ముందు నిలబడి వుంది. శ్రీహర్ష మంచం మీద కూచున్నాడు. అతని తల నందిని వక్షానికి తగులుతోంది. మెల్లగా వెనక్కి జరగబోయింది నందిని.

శ్రీహర్ష రెండు చేతులనూ నందిని నడుం కింద భాగానికి చేర్చి, ముందుకు లాక్కున్నాడు. ఆమె చీర కొంగు ఆమె లేలేత, పలుచటి పొట్టకు రక్షాకవచంగా వుంది. నువ్వెవరు నా భార్య అందాలను అడ్డుకునేందుకు.... శివుడికి మల్లె కోపం వచ్చి చీర కొంగును తప్పించాడు.

అతని పెదవులు ఆమె పొట్టమీద కూచుండిపోయాయి. ఆమె నిశ్శబ్దాన్ని ఆశ్రయించింది.

ఎక్కడో ఓ చిన్న ప్రకంపనం...

వేనవేల ప్రకంపనలయ్యే సూచనలతో గిలిగింతలు రేపుతోంది.

'నందూ... నందూ డాళింగ్'' అతను ఆమె నడుం వెనుక భాగాన్ని తన చేతులతో స్పృశిస్తూ పిలిచాడు.

అతికష్టమ్మీద 'ఆ' అంది.

అతని చేతివేళ్ళు ఆమె కుచ్చిళ్ళ మీద పడ్డాయి. ఆమె కంగారుగా వెనక్కి జరిగింది. అతను అహం దెబ్బతిన్నట్టు చూశాడు. వెంటనే తను చేసిన పొరపాటు ఏమిటో అర్థమై అపాలజికల్‌గా అంది 'సారీ'.

అతను వెంటనే స్పోర్టివ్ మూడ్‌లోకి వచ్చాడు. తొలిరాత్రి భార్య మనోభావాలను, సిగ్గు తెరలను గమనించాడు.

నేను చెప్పేది శారీ గురించి, తొలిరాత్రి 'సారీ' అవసరం కానీ, శారీ అవసరం కానీ వుండకూడదు. వాత్స్యాయనుడు పెట్టిన రూల్ అది అన్నాడు. తన చేతిని ఆమె చీర కుచ్చెళ్ళ స్థానంలోకి తీసుకువెళ్ళి

శ్రీహర్ష రెండు చేతులనూ నందిని నడుం కింద భాగానికి చేర్చి, ముందుకు లాక్కున్నాడు. ఆమె చీర కొంగు ఆమె లేలేత, పలుచటి పొట్టకు రక్షాకవచంగా వుంది. నువ్వెవరు నా భార్య అందాలను అడ్డుకునేందుకు.... శివుడికి మల్లె కోపం వచ్చి చీరకొంగును తప్పించాడు.

ముందుకు లాక్కున్నాడు.

'పాలు' అందామె పాల గ్లాసును అతని చేతికి యివ్వబోతూ.

''నాక్కావలసింది మురిపాలు' అన్నాడు.

ఆమె నాభి మీద బలంగా ముద్దు పెట్టుకున్నాడు.

''అ...మ...మా...మా...'' ఆమె అప్రయత్నంగా అంది.

అతను చీర కుచ్చెళ్ళ మీద తన జులుం చూపించాడు. చీర కుచ్చెళ్ళు అన్య శరణం నాస్తి అన్నాయి.

ఆమె పెట్టీకోట్ బ్లౌజ్‌తో వుంది.

'లైటు' అంది ఆమె.

''ముందు నా వెయిట్ చూడు'' అన్నాడు ఆమెని అలానే నేలమీద వున్న కార్పెట్ మీదకు తోసి, ఆమె పైన సెటిలవుతూ.

అబ్బా అంది అతని నడుంను (అ)ప్రయత్నంగా చుట్టేసి.

అతను ఆమె పెదవులను తన పెదవుల మధ్య బిగించేశాడు.

''మంచం ఫీలవుతుందేమో...'' అంది మెల్లగా లోగొంతుకతో.

అతను భార్య మొహంలోకి పరిశీలనగా చూశాడు. ఆమె పెదవుల్లో అల్లరి, మాటల్లో అందమైన పల్లవి కనిపిస్తున్నాయి.

''నీలోనూ రొమాంటిక్ సెల్స్ వున్నాయే'' అంటూ లేచాడు.

ఇంకాసేపు మొగుడు తన శరీరమ్మీదే సెటిలైతే బాగుండుననిపించింది.

అతను ఆర్యూ రెడీ అన్నాడు.

ఆమెకు అర్థం కాలేదు... అర్థమైన మరుక్షణం ఆమె మొహం ఎర్రబడింది. ఆమె పెదాలతో పోటీపడుతూ...

శ్రీహర్ష నందినిని దగ్గరకు తీసుకున్నాడు. అతని చేతివ్రేళ్ళు ఆమె పెట్టీకోట్‌ని గెటవుట్ అనేందుకు సిద్ధపడుతున్నాయి.

''ఏయ్... ఏం చేస్తున్నారు?''

''నీకు, నాకు మధ్య ఈ డిస్టబెన్స్ ఎందుకని... గెంటేస్తున్నాను''.

ఆమెకు అతని ప్రతిమాటా కిలికించితాలను సృష్టిస్తోంది.


పది నిమిషాల్లో ఆమెను అభ్యంగనగా మార్చాడు. ఆమె సిగ్గుతో కళ్ళు మూసుకుంది. అతను కూడా అదే పరిస్థితికి వచ్చాడు.


'పద' అన్నాడు ఆమె చేయి పట్టుకొని.

''ఎక్కడికి'' అంది సిగ్గుతో కళ్ళు మూసుకుంటూ.

''పెళ్ళిలో చేయి పట్టుకొని సప్తపది నడిచాం. ఇప్పుడు శోభనంలో కూడా సప్తపది నడవాలిగా''.

''అంటే...'' ఆమెకు అర్థమవ్వలేదు.





## కొత్త మూన్‌మూన్

ఇరవై ఏళ్ళక్రితం మూన్‌మూన్ సేన్ తెరపైకి వచ్చి అందాలతో అప్పటి కుర్రాళ్ళను మత్తెక్కించింది. ఇప్పుడు మూన్‌మూన్ దత్తా తన ఫిజిక్‌తో బాలీవుడ్‌ని అదరగొట్టడానికి వస్తోంది. సేన్‌కి ఈ అమ్మాయికి ఏమీ బంధుత్వం లేదుగాని, ఇద్దరూ బెంగాలీవాళ్ళే అంతే. గ్లాడ్ రాగ్స్ మెగా మోడల్‌గా దత్తా ఇప్పటికే ఫేమస్. టీవీలోకి ఇప్పటికే అడుగు పెట్టిన దత్తా ఇక సినిమాల వైపు కన్నేసింది. 'నా కలలు నిజం కావాలంటే బాలీవుడ్ మాత్రమే సరైన డయాస్' అంటోంది కొత్త మూన్‌మూన్.

సంగీతం అర్థం కాకపోయినా మనస్సును ఎలా స్పందింపజేస్తుందో అతని మాటల మర్మం తెలియకపోయినా అతని మాటలు చేతలు, ఆమెను వివశురాల్ని చేస్తున్నాయి. మలయమారుతమై స్పృశిస్తున్నాయి.

''చెబుతాను కదా... మనమిప్పుడు సప్తపది నడుస్తున్నాం'' అంటూ ఆమెను బాత్రూం వైపు నడిపించాడు.

''ఇటెక్కడికి?'' ఆమె కంగారుగా అడిగింది.

''శోభనం గదిలో పందిరి మంచమ్మీద, పాలు తాగి, అగరొత్తుల పరిమళం ఆస్వాదిస్తూ చేసుకుంటేనే శోభనమా? షవర్ ధారతో తడుస్తూ అద్దంలో అందాల ఆరబోతను తిలకిస్తూ, నేల మీద... నీళ్ళ సాక్షిగా ఒక్కటైతే థ్రిల్లింగ్‌గా వుంటుంది కదూ''

ఒక్కక్షణం ఆమెకు అర్థం కాలేదు.

ఆమెకు తెలిసిన ప్రపంచం వేరు. శోభనం అంటే ముత్తయిదువులు గదిలోకి తోయడం.. నాలుగ్గోడల మధ్య కళ్ళు మూసుకుని అతని ముందు శరీరాన్ని పరిచి, అతను చెప్పినట్టు నడుచుకుపోవడం, మూడు రాత్రుల ముచ్చట మధురోహలతో కరిగిపోతుందా? యాంత్రికంగా ఆవిరైపోతుందా? అని కూడా ఆలోచించలేకపోవడం....

కాని ఇదేమిటి... ఇలా... ఈ ప్రియవల్లభుడు కొత్త అర్థాన్ని విప్పి చెబుతున్నాడు. కొత్త ప్రపంచాన్ని చూపిస్తున్నాడు. కొత్త భాష్యం సృష్టిస్తున్నాడు.

నందూ... పద... ఆమెను అనాచ్ఛాదితంగానే బాత్రూంలోకి నడిపించుకువెళ్ళాడు. ఎప్పుడో ఆది మానవులు ఇలా నగ్నంగా నిస్సిగ్గుగా వుండేవాళ్ళట.

భర్తతో ఇలా నడవడం ఆమెకు విచిత్రమైన అనుభూతిని మిగిల్చింది.

* * *

షవర్ ధారలో ఆ ఇద్దరూ తడిసిపోతున్నారు. అతనామె వీపుమీద మొదలుపెట్టిన ముద్దుల యాత్ర, వీపు దాటి, నడుం దాటి ఎత్తైన పర్వతారోహణ చేసినట్టు, తిరిగి లోయ ప్రాంతానికి వచ్చినట్టు ఆమె మేనులోని ఏ ప్రాంతాన్నీ వదల్లేదు. ఏ అణువుకూ అన్యాయం చేయలేదు.

ఆమె వక్షాలు అతని పెదాల స్పర్శతో ఉష్ణగుండాలే అయ్యాయి. ఆమె నాభి ఒక్కక్షణం తన్మయత్వావస్థకు లోనైంది. అద్దం వాళ్ళ సృష్టికార్యాన్ని తనలో దాచుకుంటూనే వుంది.

* * *

సెకండ్ నైట్ గదిలో కార్పెట్ వాళ్ళకు వేదికైంది.

ముచ్చటగా మూడవ రాత్రి మంచమే వారికి సమస్త ప్రపంచమైంది. భార్యాభర్తల మధ్య స్థల, సమయ, నిబంధనలు లేవని వాళ్ళు నిరూపించారు.

* * *

సరిగ్గా ఆరోజుకి వాళ్ళ పెళ్ళయి సంవత్సరం... అందుకే షవర్ కింద ఈ స్నానాలఘట్టం.

అతనొస్తాడు... మల్లెలు మూటగట్టుకునే కాదు, మధురోహలను వెంటబెట్టుకుని వస్తాడు.

మూడురాత్రుల ముచ్చట జరిగాక మనదేశం మీదికి కాలు దువ్విన ప్రత్యర్థి దేశాన్ని మట్టికరిపించిన వీర సైనికుడైన తన భర్త... మరో గంటలో వస్తాడు.

ఈ సంవత్సరకాల విరహాన్ని కాంపెన్సేట్ చేయడానికి తప్పక వస్తాడు. మూడు రోజుల మధురోహలు ఇంకా సజీవంగా తన గుండె గదిలో వున్నాయి.

సరిగ్గా అప్పుడే బాత్రూం డోర్ తెరుచుకుంటోంది. మధురోహలతో ఆమె ప్రియవల్లభుడు వ...స్తు...న్నా..డు....

ఆ మధురోహలు ఆ గదిని పరిమళభరితం చేస్తున్నాయి.

★